దగా చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

- బీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం భాస్కర్‌రెడ్డి
- బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా నాయకుల విస్తృత ప్రచారం

రుద్రూర్‌లో మాట్లాడుతున్న పోచారం భాస్కర్‌రెడ్డి

దామర చెరువులో కూలీలకు ఈవీఎం చూపిస్తూ అవగాహన కల్పిస్తున్న పోచారం సురేందర్‌రెడ్డి

ఘన్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్

రుద్రూర్/ కోటగిరి/ చందూర్ మే 9 : బీఆర్ఎస్ నిజామాబాద్, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థులు బాజిరెడ్డి గోవర్ధన్, గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు గురువారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు.

కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని డీసీసీబీ చైర్మన్, బీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. రుద్రూర్ చెరువు కట్ట వద్ద ఉపాధిహామీ పనులు కొనసాగుతున్న ప్రాంతానికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్‌తోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓటు వేసి మరోసారి మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్నా హామీలు అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు నారోజి గంగారాం, ఎంపీపీ అక్కపల్లి సుజాతానాగేందర్, వైస్ ఎంపీపీ సాయిలు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ సంగయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, గ్రామశాఖ అధ్యక్షుడు తొట్ల గంగారాం, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, సుభానీ, కోడె శంకర్, నర్సయ్య, సాయిలు పాల్గొన్నారు.

కోటగిరిలోని దామర చెరువు వద్ద ఉపాధి హామీ కూలీలతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి మాట్లాడారు. ఈవీఎం నమూనాను చూపుతూ ఓటు వేసే విధానాన్ని వివరించారు. కారు గుర్తుకు ఓటేసి గాలి అనిల్‌కుమార్‌కు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కూలీలకు వివరించారు.

మోస్రా మండలకేంద్రంలో ఉపాధి హామీ పనులు కొనసాగుతున్న ప్రాంతంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పిట్ల ఉమాశ్రీరాములు, నాయకులు పాల్గొన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం

ఖలీల్‌వాడి/ ధర్పల్లి/ సారంగపూర్/ ఇందల్వాయి/ సిరికొండ/ డిచ్‌పల్లి, మే 9 : అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా సూచనల మేరకు అర్బన్ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు కరిపె రాజు ఆధ్వర్యంలో 35వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ కోరారు. ఢిల్లీలో తెలంగాణవాదం వినిపియాలంటే బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దాసరి ఇందిరాలక్ష్మీనర్సయ్య, సీనియర్ నాయకులు శక్కరికొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, పద్మారావు, నడ్పన్న, ఒడ్డెం నర్సయ్య, సుందర్, లింగం, నయీం, పాషా, యూసుఫ్, రంజిత్, రాజు, సురేశ్, గంగాధర్, గోపీచంద్, శివ, దాసు, సాయిలు, ప్రమోద్ మల్లయ్య పాల్గొన్నారు.

ధర్పల్లి మండలంలోని మద్దుల్ తండా అటవీ ప్రాంతంలో ఉపాధి కూలీల వద్దకు ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్ రెడ్డి వెళ్లి ప్రచారం చేశారు. బాజిరెడ్డికి ఓటు వేయాలని కోరారు. అనంతరం కూలీలకు పండ్ల రసాలను అందజేశారు. కో–ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మాజిద్, నజీర్, తండా నాయకులు పాల్గొన్నారు. దుబ్బాకలో బీఆర్ఎస్ నాయకులు ఉపాధిహామీ పని ప్రదేశంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోతి శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ పెండ గంగాధర్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, విజయేందర్ పాల్గొన్నారు.

రూరల్ మండలంలోని ధర్మారం, ధర్మారం తండాలో చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి నిధుల కేటాయింపులో కోత విధిస్తున్నదని జడ్పీటీసీ బొల్లెంక సుమలతా గోపాల్‌రెడ్డి అన్నారు. అనంతరం శాస్త్రీనగర్, రాంనగర్, మల్కాపూర్(ఏ), లక్ష్మాపూర్ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధుకర్‌రావు, ఎంపీపీ అనూషా ప్రేమ్‌దాస్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, మాజీ సర్పంచులు సునీత, అనూష, బీఆర్ఎస్ నాయకులు రాంగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నవీన్ పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ఎంపీపీ రమేశ్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ప్రచారం నిర్వహించిన వారిలో వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, సీనియర్ నాయకులు పాశంకుమార్, ఆరెట్టి రఘు, ఎంపీటీసీలు సుధాకర్, చింతల దాసు పాల్గొన్నారు. సిరికొండ మండలంలోని హుస్సేన్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఉపాధి హామీ కూలీలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నిజామాబాద్‌కు నిధులు తీసుకువచ్చే సత్తా బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఉన్నదని, అభివృద్ధి కోసం బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారవోయిన శ్రీనివాస్, వైస్ ఎంపీపీ తోట రాజన్న, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ ఫిలిప్, మోతే చిన్నారెడ్డి, నర్సారెడ్డి పాల్గొన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించండి

నవీపేట, మే 9: ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని బోధన్ మాజీ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమేర్ సతీమణి ఆయేషా ఫాతిమా ఓటర్లను కోరారు. నవీపేట మండలంలోని నాలేశ్వర్, బినోలా గ్రామాల్లో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సతీమణి వినోద, కోడలు దీపికతో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. ఆయేషా ఫాతిమా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా హామీలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వి. నర్సింగ్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు తెడ్డు పోశెట్టి, దొంత ప్రవీణ్‌కుమార్, న్యాకంటి అబ్బన్న, అల్లం రమేశ్, బెల్లాల్ నర్సింగ్‌రావు, ఆర్మూర్ శ్రీనివాస్, పుప్పాల శ్రీనివాస్, భోజన్న, బాగాజీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట మండలం నాళేశ్వర్‌లో బాజిరెడ్డి గోవర్ధన్ సతీమణి వినోద, కోడలు దీపికతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ చైర్మన్ విఠల్‌రావు, ఆయేషా ఫాతిమా

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

మోర్తాడ్/బోధన్ రూరల్/శక్కర్‌నగర్, మే9: మోర్తాడ్, కమ్మర్‌పల్లి, బోధన్ మండలాలు, బోధన్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తరపున ఇంటింటికీ తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. బోధన్ మండలంలోని పెగడాపల్లి, ఊట్‌పల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. బోధన్ పట్టణంలోని పలు వార్డుల్లో పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు.

దంపతుల మధ్య గొడవ

- మనస్తాపంతో భార్య ఆత్మహత్య

వినాయక్‌నగర్, మే 9 : భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో మనస్తాపంతో భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజామాబాద్ ఐదో పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై అశోక్ తెలిపిన కథనం ప్రకారం.. నాగారం పరిధిలోని 300 క్వార్టర్స్‌లో ఉండే చెన్నూరు కావేరి(35) భర్త సంతోష్ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తాడు. డబ్బుల విషయంలో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. బుధవారం రాత్రి కూడా గొడవ జరగగా.. మనస్తాపం చెందిన కావేరి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఎస్సై ఘటనాస్థలాన్ని పరిశీలించి, మృతురాలి తమ్ముడు ఓంకార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మూడు రోజుల జైలుశిక్ష

వినాయక్ నగర్, మే 9 : జిల్లాకేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఆరుగురు వాహనదారులపై కేసులు నమోదు చేశారు. వారికి ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ కౌన్సెలింగ్ నిర్వహించారు. వాహనదారులను నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సయ్యద్ ఖదీర్ ఎదుట గురువారం హాజరుపర్చగా.. ఐదుగురు వాహనదారులకు రూ.3,200 జరిమానా విధించారు. మరో వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ నారాయణ వెల్లడించారు.

సీఈఐఆర్ ద్వారా 37 సెల్‌ఫోన్ల గుర్తింపు

- బాధితులకు అందజేత

వినాయక్‌నగర్, అక్టోబర్ 9 : నిజామాబాద్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ పోర్టల్ టెక్నాలజీ ద్వారా రు. 7 లక్షల విలువ చేసే 37 సెల్‌ఫోన్లను గుర్తించినట్లు ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు వెల్లడించారు. వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితులకు సెల్‌ఫోన్లను గురువారం అప్పగించారు.

సబ్ సెంటర్ ఎదుట నుంచి చెత్తాచెదారం తొలగింపు

సబ్ సెంటర్ ఎదుట ఉన్న చెత్తను ట్రాక్టర్‌లో తరలిస్తున్న సిబ్బంది

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

రెంజల్, మే9: 'నిరుపయోగంగా నూతన భవనాలు' శీర్షికన గురువారం 'నమస్తేతెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండలంలోని కందకుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించి నిరుపయోగంగా ఉన్న హెల్త్ సబ్ సెంటర్ ఎదుట ఉన్న చెత్తాచెదారాన్ని గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీశ్‌చంద్ర దగ్గరుండి జీపీ సిబ్బందితో తొలగింపజేసి ట్రాక్టర్‌లో డంపింగ్ యార్డుకు తరలించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే జరిమానా విధిస్తామని చుట్టుపక్కల కుటుంబాలను హెచ్చరించారు. కాగా..రెండేండ్ల క్రితం నిర్మించిన సబ్‌సెంటర్ భవనాన్ని ఎప్పుడు ఉపయోగంలోకి తీసుకువస్తారని సంబంధిత అధికారులను స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

రూ. 20లక్షల ఇన్సూరెన్సు చెక్కు అందజేత

ఏర్గట్ల, మే 9: స్థానిక ఎస్‌బీఐ బ్రాంచి ఖాతాదారుడు డి.చక్రధర్ కుటుంబానికి రూ.20 లక్షల ఎస్‌బీఐ జనరల్ పీఏఐ పాలసీ ఇన్సూరెన్స్ చెక్కును బ్యాంక్ మేనేజర్ సీహెచ్ రాము తన సిబ్బందితో కలిసి గురువారం అందజేశారు. మేనేజర్ మాట్లాడుతూ.. కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన చక్రధర్ తమ బ్యాంకులో ఖాతాదారుడని, తమ బ్యాంకులో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నాడని పేర్కొన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా నామినీ అయిన ఆయన భార్య లతకు చెక్కును అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్వీస్ మేనేజర్ ధర్మపురి, ఏరియా బీడీఎం శ్రీధర్, బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో చోరీ

మాక్లూర్, మే 9: మండలంలోని డీకంపల్లి గ్రామ శివారులోని పెద్దమ్మ తల్లి ఆలయంలో దుండగులు బుధవారం రాత్రి ఆలయ తలుపులు పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు ఏఎస్సై గంగాధర్ తెలిపారు. ఆలయ తలుపులు పగలగొట్టి అమ్మవారి మెడలోంచి పుస్తెలు, ముక్కుపుడుక, వెండి ఆభరణాలు, హుండీలోని డబ్బులు ఎత్తుకెళ్లారని తెలిపారు. సుమారు రూ.లక్ష విలువైన వస్తువులు చోరీకి గురయ్యాయని ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై అన్నారు.

ఐకేపీ సీసీలతో సమీక్ష

మాక్లూర్, మే9: మండల సమాఖ్య కార్యాలయాన్ని గురువారం ఏపీడీ రవీందర్, డీపీఎం సాయిలు గురువారం పరిశీలించి మాట్లాడారు. స్కూల్ యూనిఫామ్ కుట్టే వారితో మాట్లాడారు. సమావేశంలో ఏపీఎం అనిల్, సీసీలు, ఆడిటర్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

భీమ్‌గల్, మే 9: చెంగల్ గ్రామంలో బాలల పరిరక్షణ విభాగంపై, బాలరక్ష భవన్ ఆధ్వర్యంలో గురువారం బాలల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది ముజాహిద్, ఆశ వర్కర్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ధర్మారం తండాలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ సుమలత, నాయకులు

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

ఆర్మూర్‌టౌన్, మే9: పట్టణంలోని ఆలూర్ గైని కాలనీకి చెందిన పలువురు మహిళలు మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి జీవన్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించేందుకు సైనికుల్లా పని చేయాలని కోరారు.

ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

పట్టణంలోని దోబీఘాట్ వద్ద రైతులు ఆరబెట్టిన ధాన్యం కుప్పలను మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతులతో ముచ్చటించారు.

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

సరికొత్త హంగులతో వెంకటేశ్వర హీరో షోరూం

షోరూంను ప్రారంభిస్తున్న ఏరియా మేనేజర్ మనీశ్ జైన్

ఖలీల్‌వాడి, మే 9 : జిల్లాకేంద్రంలోని వెంకటేశ్వర హీరో షోరూంను రెనోవేషన్ చేశారు. సరికొత్త హంగులతో తీర్చిదిద్దిన షోరూంను ఏరియా మేనేజర్ మనీశ్ జైన్ ముఖ్యఅతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. అత్యాధునిక వాహనాలు షోరూంలో అందుబాటులో ఉన్నాయని యాజమాని నల్ల మహిపాల్ రెడ్డి, నల్ల జయారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ సీజ్

రెంజల్, మే 9: అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై సాయన్న గురువారం తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మండలంలోని కందకుర్తి వైపు నుంచి వస్తున్న ఇసుక టిప్పర్‌ను కళ్యాపూర్ వద్ద పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించామని తెలిపారు.

రైతురాజ్యం రావాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి

రోడ్‌షోకు హాజరైన ప్రజలు

మాట్లాడుతున్న అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

- కార్నర్ మీటింగ్, రోడ్‌షోలో అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

ఖలీల్‌వాడి, మే 9 : కరెంట్ కష్టాలు పోయి రైతురాజ్యం రావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. జిల్లాకేంద్రంలోని వర్ని చౌరస్తాలో గురువారం రాత్రి కార్నర్ మీటింగ్, రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. హామీలను మాత్రం అమలుచేయడం లేదన్నారు. అబద్ధాలతో దేవుళ్ల మీద ఒట్లు పెట్టి గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎంపీ అర్వింద్ ఐదేండ్లలో జిల్లాకు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని, బాండ్‌పేపర్ రాసిచ్చి, పసుపు బోర్డు కూడా తేకుండా రైతులను మోసం చేశాడని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో మేయర్ దండు నీతూకిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, రవిచందర్, సత్యప్రకాశ్, సీతారాం, సదానంద్, మల్కాయి మహేందర్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **ANKAM BHAGYA LAXMI** (Old Name) W/o. **ANKAM NARAHARI,** H.No.3-21, Vill: Yanampally, Mdl: Dichpally, Nizamabad. T.S. 503175, Changed My Name as **ANKAM LATHA** (New Name)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చెట్లు నరికినందుకు రూ. 25 వేల జరిమానా

చందూర్, మే 9 : మోస్రా మండలం కొత్తపేట్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన 25 చెట్లను నరికి వేసినందుకు గురువారం జరిమానా విధిస్తూ పంచాయతీ సిబ్బంది నోటీసులు అందజేశారు. రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్ల పరిధిలో నాటిన 25 చెట్లను నరికినందుకు ఒక్కో చెట్టుకు వెయ్యి రూపాయల చొప్పున రూ. 25వేలు జరిమానా విధించారు. జరిమానాను ఈ నెల 11వ తేదీలోగా చెల్లించాలని, లేకపోతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో పేర్కొన్నారు.

దాతకు సన్మానం

ముప్కాల్, మే 9: సావెల్‌కు చెందిన గుండు మనోహర్ శాశ్వత చందాదారులుగా ముప్కాల్ మర్రిచెట్టు దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కనుగంటి లింగం తెలిపారు. గురువారం ముప్కాల్ మర్రిచెట్టు దేవస్థానానికి రూ. లక్ష విరాళం అందజేశారు. భక్తులకు రూ.10 వేలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గుండు మనోహర్ దంపతులను వీడీసీ ఆధ్వర్యంలో సన్మానించారు.

బాజిరెడ్డికి మున్నూరుకాపు సంఘాల మద్దతు

భీమ్‌గల్/మోర్తాడ్, మే 9: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని మున్నూరుకాపు సంఘ జిల్లా సభ్యులు కోరారు. గురువారం భీమ్‌గల్ పట్టణంలోని ఐదో వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు సంఘం జిల్లా సభ్యుడు లక్ష్మీనారాయణ సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపులందరూ బాజిరెడ్డికి మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ నర్సయ్య, మున్నూరు కాపు సంఘం జిల్లా సభ్యులు వారి రమేశ్, రాజారెడ్డి, సత్యగంగయ్య తదితరులు పాల్గొన్నారు. మోర్తాడ్ మండలం దొన్కల్‌లో మున్నూర్‌కాపు సంఘం సభ్యులు సమావేశం నిర్వహిచారు. ఎంపీపీ శివలింగు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెడ ఏలియా, పార్టీ గ్రామాధ్యక్షుడు తాటిపల్లి శ్రీనివాస్ సమక్షంలో బాజిరెడ్డి గోవర్ధన్‌కు పూర్తిస్థాయి మద్దతు ప్రకటించారు.

భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న మున్నూరుకాపు సంఘం సభ్యులు

దొన్కల్‌లో మద్దతును ప్రకటిస్తున్న మున్నూరుకాపు సంఘం సభ్యులు

బడా భీమ్‌గల్‌లో ఇండ్లలోకి చేరిన మురికి కాలువ నీరు

అకాల వర్షంతో రోడ్లపైకి మురికి నీరు

భీమ్‌గల్, మే 9: మండలంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షంతో వాతావరణం చల్లగా మారింది. మండలంలోని బడా భీమ్‌గల్‌లో కురిసిన వర్షంతో మురికి కాలువలు పొంగిపోర్లాయి. మురికి నీరు ఇండ్లలోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్యం లోపించిందని మండిపడ్డారు. డ్రైనేజీల్లో చెత్తపేరుకుపోవడంతో నీరు రోడ్లపైకి వచ్చిందని పేర్కొన్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన –తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ–వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: **20–మే–2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం.** మధ్య (ఇ–వేలం సమయం) ఇ–వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	నిజామాబాద్	xxxxxxxxxxxxx8755	కందూరి గాయత్రి	132909	28–ఫిబ్రవరి–24	37.8	34
2	ఆర్మూర్NIZA TG	xxxxxxxxxxxx3605	చింతకుంట మౌనిక	83552	15–మార్చి–24	21.9	20.2
3	కామారెడ్డి	xxxxxxxxxxxx7856	మంచాల నారాయణ	121725	15–మార్చి–24	30.6	29.5
4	కామారెడ్డి	xxxxxxxxxxxx9331	లింగం శ్రీరామ్	79172	01–ఫిబ్రవరి–24	19.7	19

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.
అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

బోధన్/ మాక్లూర్, మే 9: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిరణ్‌కుమార్ సూచించారు. గురువారం బోధన్ పట్టణం విజయమేరీ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ గంగాధర్, డిప్యూటీ తహసీల్దార్ మహేందర్, ఆర్ఐ వరుణ్ ఉన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచామని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. రెంజల్ మండలంలోని సాటాపూర్ జీపీ పక్కన ఎంపిక చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తహసీల్దార్ ఎంఏ ఖలీం, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో గౌసొద్దీన్, కార్యదర్శి మహిబూబ్‌అలీ ఉన్నారు. సాలూర మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ గంగాధర్, బూత్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

బోధన్‌లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మాక్లూర్, మే 9: మండలంలోని మాక్లూర్, మాందాపూర్, గొట్టుముక్కల, ధర్మోరా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్ ఎలిస్ వజర్ గురువారం పరిశీలించారు. తహసీల్దార్ షబ్బీర్‌కు పలు సూచనలు చేశారు.

సంక్షిప్తంగా..

- **కుర్చీల వితరణ** - చందూర్, మే 9 : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాటి పాముల శ్రీనివాస్ కుర్చీలను గురువారం వితరణ చేశారు. తాటిపాముల శ్రీనివాస్ తన కుమారుడి జ్ఞాపకార్థం రూ. 35 వేల విలువ చేసే కుర్చీలను అందజేశారు.
- **అంత్యక్రియలకు ఆర్థిక సాయం** - కోటగిరి, మే 9 : మండలకేంద్రంలోని తోటిదుల గల్లీకి చెందిన సున్నం పురుషోత్తం తల్లి బుధవారం మధ్యాహ్నం మృతిచెందింది. విషయం తెలుసుకున్న తేళ్ల రవి యువసేన నిర్వాహకుడు తేళ్ల రవికుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల నిర్వహణ కోసం ఆర్థిక సాయం అందజేశారు.
- **ప్రభుత్వం సాహిత్య కళలను ప్రోత్సహించాలి**- ఖలీల్‌వాడి, మే 9 : సాహిత్య కళలను ప్రభుత్వం గౌరవించి, ప్రోత్సహించాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ అన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. నిజ జీవితంలో సాహిత్య ప్రక్రియ గొప్పదని, ప్రస్తుతం అనేక మార్పులు చోటు చేసుకుంటున్నదని చెప్పారు. సమావేశంలో వేదిక ప్రధానకార్యదర్శి శేఖర్, రంజిత్ పాల్గొన్నారు.
- **'వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న బీజేపీని ఓడించాలి'**- డిచ్‌పల్లి, మే 9 : దేశ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న బీజేపీని ఓడించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు వేల్పూర్ భూమయ్య అన్నారు. మండలంలోని దూస్‌గాంలో ఉపాధి హామీ కూలీలతో గురువారం మాట్లాడారు. కనీస వేతన చట్టం ప్రకారం కూలి లభించడం లేదన్నారు. కార్యక్రమంలో మండలకార్యదర్శి గంగాధర్, సాయినాథ్, భారతి, స్వామి పాల్గొన్నారు.
- **ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలి** - ఇందల్వాయి, మే 9: ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఈనెల 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా బూత్‌ల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇందల్వాయి ఆరోగ్య విస్తరణాధికారి శంకర్ సూచించారు. ఇందల్వాయి పీహెచ్‌సీలో నెలవారీ సమీక్షా సమావేశాన్ని ఆశ కార్యకర్తలతో గురువారం నిర్వహించి మాట్లాడారు.